# కామ్రేడ్ కొలుసు సావిత్రమ్మ సంస్మరణ సభ

**రేపల్లె, 1-9-16 :**

22-8-16న అనారోగ్యంతో మరణించిన కా॥ కొలుసు సావిత్రమ్మ (70 సం॥లు) సంస్మరణసభ రేపల్లె పాత పట్టణంలో జరిగింది. ఈ సభకు సిపిఐ(ఎం-ఎల్) జిల్లా కార్యదర్శి కా॥ ముత్తిరెడ్డి శ్రీరాములు అధ్యక్షతవహించి ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి ఆమె పార్టీకి అందించిన తోడ్పాటును గుర్తుచేసుకుంటూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

సిపిఐ(ఎం-ఎల్) జిల్లా నాయకులు కా॥ సింహాద్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇళ్ళులేని నిరుపేద కుటుంబాలకు ఇళ్ళు కావాలంటూ, నిరంతరం పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా స్త్రీ విముక్తి సంఘటన, రైతుకూలీసంఘం (ఆం.ప్ర.) చేసే ఆందోళనలలో పాల్గొంటూ పోరాటాలకు ప్రజలను కూడగట్టే క్రమంలో నేటి పాలకవర్గాలు అనుసరిస్తున్న భూస్వామ్య, సామ్రాజ్యవాద అనుకూల విధానాల ఫలితంగానే ప్రజలకు ఈ బాధలు, కష్టాలు సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని ఆమె గుర్తించారన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజల సంఘటిత పోరాటాలు తప్ప మరో మార్గంలేదని విశ్వసించిన కా॥ సావిత్రమ్మ పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి పార్టీ స్థానికంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ చివరివరకు పార్టీకి తోడ్పాటునందించారని పేర్కొన్నారు.

రైతుకూలీసంఘం(ఆం.ప్ర.) నాయకురాలు కా॥ మండవ శోభారాణి మాట్లాడుతూ ఆమె పరిచయాలలోకి వచ్చిన గత 25 సం॥ల నుండి ఆమె పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ కామ్రేడ్స్‌తో మమేకమై వారిని తమ కుటుంబసభ్యులుగా భావించి తనకు కలిగినదాంట్లోనే వారికి సహాయం అందించేదన్నారు. ఆమెను స్మరించుకుంటూ జోహార్లు అర్పించి, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సభలో ఇంకా ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు కా॥ దొంతు శ్రీనువాసరావు, కా॥ మర్రివాడ వెంకట్రావ్, ఓపిడిఆర్ నాయకులు కె. నాగరాజు, కా॥ జానం భాస్కరరావు, కా॥ ఎం. ఈశ్వరరావు, ఎన్‌వైఎస్ జిల్లా నాయకురాలు కా॥ ఎం. రాజేశ్వరి తమకు ఆమెతో వున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆమెకు జోహార్లు అర్పించారు. కుటుంబసభ్యులు పాల్గొని మాట్లాడారు.

oooooo